**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్**

**(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)**



# గాయత్రి విద్యా ప్రశస్తి పథకం

## Gayathri Scheme for Academic Excellence (GS-AE)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ (ABC) రాష్ట్రం లోని బ్రాహ్మణ విద్యార్థుల కోసం 2018-19 సంవత్సరానికి "గాయత్రి విద్యా ప్రశస్తి పథకం" (GS-AE) ను ప్రవేశపెడుతున్నది. ఈ పథకం క్రింద పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లో చదువుతున్న కోర్సులో సర్వ ప్రథముడు (topper) గా నిలిచిన వారికి నిర్దిష్ట ప్రక్రియ ననుసరించినిర్ధారిత మొత్తాన్ని అందించబడుతుంది.

**ఆశయం**

2018-19 విద్యా సంవత్సరంలో ఎస్.ఎస్.సి. / ఇంటర్మీడియట్ లేక తత్సమానం / గ్రాడ్యుయేషన్ / వృత్తి విద్యా కోర్సు / పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకై, గుర్తింపు పొంది మరియు పేరుగాంచిన పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లో టాపర్ గా వచ్చిన వారికి గుర్తింపు నివ్వటం.

**పరిధి**

ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 13 జిల్లాలలో ఎస్.ఎస్.సి. / ఇంటర్మీడియట్ లేక తత్సమానం / గ్రాడ్యుయేషన్ / వృత్తి విద్యా కోర్సు / పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 2017-18 విద్యా సంవత్సరంలో గుర్తింపు పొంది మరియు పేరుగాంచిన పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లోని టాపర్ కి ఈ పథకం వర్తిస్తుంది.

**అర్హత**

- విద్యార్థి మరియు అతని తల్లిదండ్రులు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారై, ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూవుండాలి.
- 2017-18 విద్యా సంవత్సరంలో ఆ కోర్సు చివరి సంవత్సరంలో రెగ్యులర్ విద్యార్థిగా వుండి తీరాలి.
- 2017-18 విద్యా సంవత్సరంలో పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లో (ఎస్.ఎస్.సి. / ఇంటర్మీడియట్ లేక తత్సమానం / గ్రాడ్యుయేషన్ / వృత్తి విద్యా కోర్సు / పోస్ట్ గ్రాడ్యుయేషన్ చివరలో) ఆ కోర్సులో టాపర్ (topper) అయి వుండాలి.
    - ఎస్.ఎస్.సి/ ఇంటర్మీడియట్ లేక తత్సమానం మరియు గ్రాడ్యుయేషన్ లో టాపర్ అయిన వారు ఆంధ్రప్రదేశ్ లో ఆ కోర్సును పూర్తి చేసి వుండాలి. అయితే వృత్తి విద్యా కోర్సు / పోస్ట్ గ్రాడ్యుయేషన్ లోని టాపర్ లు భారత్ లో ఎక్కడైనా ఆ కోర్సును పూర్తి చేసి వుండవచ్చు కాని వారి తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లోనే నివసిస్తూ వుండాలి.
- ఇదే ప్రయోజనం కోసం మరియే ఇతర ప్రభుత్వ పథకం క్రిందగాని అభ్యర్థి ఎలాంటి సొమ్ము పొందివుండరాదు.

**దరఖాస్తు ప్రక్రియ**

- అర్హులైన విద్యార్థులు నిర్ణీత నమూనాలో తమ దరఖాస్తులను ఆన్ లైన్ లో పూరించి సమర్పించాలి.(www.andhrabrahmin.ap.gov.in)
- దరఖాస్తుదారులు ఈక్రింది డాక్యుమెంట్ల స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 250 kb సైజులో pdfలో) అప్ లోడ్ చేయాలి :
    - పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ (50 kb లోపు jpeg ఫార్మాట్ లో)
    - విద్యార్థి ఆధార్ కార్డు
    - అర్హత గల ప్రభుత్వ అధికారి (ఎం.ఆర్.ఓ/ రెవెన్యూ ఇన్ స్పెక్టరు) జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం
    - విద్యార్థి 2017-18 విద్యా సంవత్సరంలో ఆకోర్సులో తమ పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లో టాపర్ గా నిలిచినట్లు సూచిస్తూ సదరు పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ అధిపతి జారీ చేసిన ధృవపత్రం.
    - ఆంధ్రాబ్యాంకు లేదా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా లోని పొదుపు ఖాతా పాస్ పుస్తకం కాపీ (దరఖాస్తుదారుని పేరు మీదనే ఖాతా వుండటం తప్పనిసరి)

**ఎంపిక విధానం**

- దరఖాస్తుల పరిశీలన, అంతిమ ఎంపికను రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీ (SLSC) చేస్తుంది
- క్రింద పట్టికలో సూచించిన విధంగా నగదు మొత్తం అర్హులైన దరఖాస్తుదారుల పొదుపు ఖాతాలకు బదిలీ చేయబడుతుంది:

| కోర్సు | నగదు మొత్తం రూ. |
|---|---|
| ఎస్.ఎస్.సి. (10వ తరగతి) | 7,500 |
| ఇంటర్మీడియట్ లేక తత్సమానం చివరి సంవత్సరం (పాలిటెక్నిక్, ఐ.టి.ఐ. మొ.) | 10,000 |
| గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం | 15,000 |
| వృత్తివిద్యా కోర్సు చివరి సంవత్సరం | 20,000 |
| పోస్ట్ గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం | 20,000 |